# M.A.L.D. GOVT. DEGREE & PG COLLEGE,

## GADWAL – 509125,

Jogulamba Gadwal Dist., Telangana State

NAAC Re-accredited with "B++" Grade, Affiliated to Palamuru Universityy

# మన ఊరు-మన చరిత్ర

**MY VILLAGE** : Parumala **MANDAL** : Gadwal **DISTRICT** : Jogulamba Gadwal

STUDENT STUDY PROJECT 2022-23

**SUBMITTED**

**TO**

**TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD**

&

**COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD**

SUBMITTED BY:

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1. | C. Rupa Sri Yadav | 20033024405018 | B.Com E/M |
| 2. | ~~E. Shireesha~~ | ~~20033241~~ | |
| 3. | C. Nagamai | 20033024445523 | BSC LS II year |
| 4. | C. | | |
| 5. | | | |

SUPERVISOR :

Sri. J. Bikya Naik

(College Coordinator)

Sri. M H Nagabhushanam

( Dist Coordinator)

Principal

Dr.D. Sreepathi Naidu, M.A, B.Ed, Ph.D.,


PRINCIPAL
M.A.L.D. Govt. Arts & Science College
GADWAL - 509 125

# —... మన ఊరు మన చరిత్ర... —

## —: పరుమాల గ్రామ చరిత్ర :-

మా ఊరు పరుమాల గ్రామం, గద్వాల మండలం, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, ప్రస్తుతం జోగులాంబ గద్వాల్ జిల్లా. మా గ్రామాన్ని పూర్వము జమీందారులు పరిపాలించేవారు. వారు గద్వాల్‌లోని నల్ల సోమనాద్రి కింద పని చేసేవారు. మా ఊరు పేరు పరుమాల అని పెట్టినవారు నల్ల సోమనాద్రి యొక్క పాలనలో ఉన్న జమీందారులు.

- పూర్వము రాజులు, మహారాజుల కాలములోనే గొప్ప చరిత్ర కలిగియున్నది. మా గ్రామంలో ప్రజలు అప్పటి కాలంలో దాసులుగా పని చేశారు జమీందారులకు.
- బుచ్చిరెడ్డి మరియు వళ్ళ వారసులు పై కూడా పరిపాలించారు.
- సంజీవ రెడ్డి రాజు, బుచ్చిరెడ్డి వాళ్ళ తండ్రి, సంజీవరెడ్డి 1945లో మరణించారు. స్వాతంత్ర్య సమరయోగంలోని పాలకూరు సంజీవరెడ్డి, ఆయన మరణించాక, బుచ్చిరెడ్డి ఆయన కొడుకు మా గ్రామాన్ని పరిపాలించాడు. ఈయన కూడా 1977లో మరణించారు.
- మా ఊరిలో ఒక చారిత్రక కట్టడం ఉంది. రాజులు కోసం ఉన్న బంగ్లా, [కోట] ఉంది. అది 3 అంతస్తులు ఎత్తు కలదు



దాన్ని విస్తీర్ణము 5 ఎకరాలు కలదు.
మా గ్రామం గద్వాలకు 4 km దూరంలో ఉత్తర దిశామునా
ంది. మా గ్రామా ప్రజలు ఇతర అవసరాలకు కలి నడుకొన్నా
ద్వాల్‌కు పోయేవారు. దారి మరగంలో సూగాల చెరువును
దాటుకుంటు ముందుకు పోయేవారు. మా గ్రామానికి
పడమటి దిశాన్ని పరుమాల చెరువు కాలదు.

- అప్పటి కాలంలో రాజు వారు ప్రజలతో కప్పము కట్టి
ంచుకునేవారు. కప్పము రూపాలు:-
    1. ఆస్తి కప్పము
    2. భూమి కప్పము
    3. ఇంటి కప్పము
    4. పట్టు కప్పము

- ఈ విధంగా మా ఊరి ప్రజలచే జమీం దారులు కప్పము కట్టించుకునేవారు.

- రాజులు ప్రజలతో కప్పము అడుకునేవారు, ఒక వేలా కట్టకపోతే, బట్టలు విప్పి ఎండలో నిలబెట్టేవారు, కొరడా దెబ్బలు కొట్టడము జరిగేది.

- మా గ్రామంలోని ప్రజలు అందరు జమీందారలను చూసి భయపడేవారు. డబ్బు లేని స్త్రీలతో ప్రజలు జమీందారల ఇంటికి వెళ్లి సహాయం చేయమని అడిగితే సహాయం చేయకపోక వళ్లను కొట్టేవారు.

అప్పటి కాలంలో బడి ఉండేవి కాదు. పిల్లలు స్కూళ్ళు పంపించేవారు పట్టించుకునేవారు కాదు, పిల్లలని కూడా వారి ఇంటిలో పని చేయడానికి పెట్టుకొనేవారు వెట్టిచాకిరి చెప్పించుకునేవారు పనించే వారులు.

**భౌగోళిక నైసర్గిక స్వరూపం :-** మా గ్రామానికి కొంత దూరంలో కనుమల వాగు కలదు. మరియు నెటెంపాడు కాలువ కలదు.

- బావులు, బోరుబావులు ఉండేవి. చెరువులు కూడా ఉన్నవి [పరుమాల చెరువు, సంగాల చెరువు] వాటి నుండి ప్రజలు త్రాగు నీటిని తెచ్చుకునేవారు.
- ఒక అప్పుడు ప్రజలు నీరు లేక మరణించిన వారు కూడా ఉన్నారు, వర్షాలకు పడే నీరునే వారు త్రాగడానికి మరియు భూములకు వాడేవారు.
- బావులు, చెరువులు ప్రజలు కొంతమంది బోరుబావులు వేసుకున్నారు. బోరు నీరే త్రాగుతూ ఉన్నారు ఇప్పటి వరకి.
- పడే పంటలకూడా ఈ నీరే వాడుతున్నారు, పంటలు పండి-స్తున్నారు. వరి పంటను పండించేవారు, అందులోని చెప్పాలని పట్టి అమ్ముకునేవారు. వాటి ద్వారా ప్రజలు ఉపాధి పొందేవారు.

* **వనరులు:-** మా గ్రామంలో వ్యవసాయ భూములు కలవు. నల్ల రేగడి, ఎర భూములు, తుప్పా పొలాలు కలవు. వాటిలో మిర్చి, పత్తి, కందిపప్పు, వేరుశనగలు వంటి పంటలు పండించేను. మా ఊరిలో పడమర దిశలో గుట్టపల్లి గట్టు, బొడుగట్టు అను

రెండు గట్టులు కలుగు. వీటి ద్వారా రక్షణ, కంకర రక్షణ, అమ్మకోని జీవనం పొందేవారు. వ్యవసాయం చేసి, ఆహారాన్ని, ముడిసరుకును పండించే వ్యక్తిని రైతు అంటారు. వ్యవసాయం చరిత్ర మానవ చరిత్రలో అతి పెద్ద అంశాం.

- పంటు పండించే ముందు, సరైన కాలంలో దుక్కి దున్నడం మొట్టమొదటి సారిగా చేసే వ్యవసాయపు సాగుపని. దీనివల్ల అనేక లాభాలున్నాయి. నేలను దున్నడం వల్ల నేల గుల్లబారి, మెత్తగా ఉంటుంది. అటువంటి నేలలోకి నీరు పారిస్తే భూమిలోకి ఇంకి, అన్ని వైపులకూ ప్రవహిస్తుంది. నేల మెత్తగా ఉంటే దాని ఉపరితల వైశాల్యం పెరిగి ఆ నేలలో ఉన్న నీటి నిలువుదల సమానము పడుతుంది. ఈ నీటిని మొక్కలు పీల్చుకుంటాయి.

* **భూమిని చదును చేయడం:-** పొలంలోని మట్టిగడ్డల వలన నేల ఎగుడుదిగుడుగా ఉంటుంది. దాని వల్ల ఆ నేలలో విత్తనాలు జల్లడానికి, నారుమొక్కలు వేయడానికి అనువుగా ఉండదు. నేలను చదును చేయడం వల్ల నీరు, పోషక పదార్థాలు సమానంగా సర్దుబాటు అవుతాయి. పొదుపుగా లాభసాటిగా నీరు ఉపయోగించుటకు నేల చదునుగా ఉండాలి.

1. పంట ఉత్పత్తి
2. ఎరువులు వేయడం
3. నీరు పెట్టడం
4. దమ్ము చేయడం
5. చదును చేయడం
6. విత్తడం.

విత్తనాలు విత్తే ముందు రైతులు ఏ వ్యాధిలేని విత్తనాలు ఎంపిక చేస్తారు. దీని వల్ల పంట దిగుబడి అధికంగా ఉంటుంది.


(7) నారు నాటడం లేదా ఊడ్చడం

(8) వరులు చేయడం

(9) నీటి పారుదల:- మొక్కల పెరుగుదలకు, పంటల ఉత్పత్తులకూ నీరు చాలా అవసరం, మంచి లాభాలు కలుగుతాయి. మరియు గ్రామానికి ఉత్తర భాగనా పరపోగు భూమి కలదు. అందుచే గ్రామ ప్రజల యొక్క పశువుల మేపుటకు పోయేవారు ఆ విధముగా కూడ జీవనం పోయేవారు. చెరువులోని నీళ్లు పంటలు పండించేవారు. ఉమ్మడి భూములు కూడా ఉన్న ప్రజలకు భూములు లేక కొంతమంది పొలాని తీసుకొని వ్యవసాయం చేసుకునే వారు.

(1) **చరిత్ర అంశాలు:-** మా గ్రామంలో పురాతనమైన రంగస్వామి, ఆలయాము, శివాలయము ఉన్నాయి. వాటిని జమిందారు సంజీవ రెడ్డి వంశస్థులు కట్టించారు.







ప్రస్తుతం కొత్త నిర్మాణంలో రామాలయం కలదు. మా గ్రామంలో
శివాలయం ముందు భాగనా ఒక తల్లి బండ పై శిలాశాసనం
కలదు. దాని మా గ్రామ ప్రజలు పూజిస్తున్నారు.



...లి చూస్తే
పరుమాల చెరువు కనపడును. ఈ ఊరిలోని రాజులు పరుమా-
ల గ్రామంతో పై 7 ఊరులను పరిపాలించేవారు. మా గ్రామ-
ంలో ప్రజల జీవనం చాలా పేదనంగా, కిరాతకంగా ఉండే
వారు రాజులు. సామాజిక వర్గాల వారు కూడా సహజీవనం
అలాగే ఉండేది.

**జీవన విధానం:-** మా గ్రామంలోని ప్రజలు అందరు కుల
వ్యవసాయం చేసేవారు. ఊరిలో మంది కూడా కూలీ పని
చేసేవారు. గ్రామంలోని తల్లి, తండ్రి, పిల్లలు అని తేడులేకు-
న్న అందరు కూలి పనికి పోవల్లసిందే.

**ఆర్థిక అంశాలు:-** తెల్ల జొన్నా, జొన్నా, సజ్జలు, మినుములు,
కందులు, మిట్టకేలు, పెసలు, పొద్దు తిరుగుడు పువ్వు,
పత్తి, ఎండు మిర్చి, వేరుశనగలు, కొర్రలు, పంటలు
పండించేవారు. కష్టం చేసుకొనే జీవితాలు. మా ఊరిలో
ప్రజలు ఎక్కువ శతం వ్యవసాయం చేయడానికే
పోయేవారు. పొల్లం ఉన్న వాళ్ళు వ్యవసాయం చేసుకోని
జీవిస్తున్నారు, ఇప్పటి వరకే కూడా.

* **వృత్తులు:-** మా గ్రామంలో కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, చేనేత, మంగలి, సాకలి, ఎరకాల.

① **కుండలు:-** మా గ్రామంలో కుండలు తయారుచేస్తున్న మహిళలు, పురుషులు, ఈ కులాన్ని కులాల, శాలివాహన ప్రజాపతి పేర్లతో కూడా పిలుస్తారు. మట్టితో కుండలను చేయడాన్ని కుమ్మరి అంటారు. కులాలుడు అన్న పదం కూడా సాంకేతికంలో వాడబడుతుంది. ఈ వృత్తి వారసత్వంగా వచ్చినది. దీనిని చేయుటకు తగిన అనుభవము ఉండవలెను. మట్టి గురించి అవగాహన, చేయుటలో శ్రద్ధ, కళాదృష్టి లాంటివి ఈ పనికి తప్పనిసరి.

- పూర్వము నుండి కులవృత్తిగా ఉన్న కుమ్మరము నేడు కనుమరుగవుతున్నది.

② **కమ్మరి:-** మా గ్రామంలో కమ్మరి, ఇనుమును కరిగించి వస్తువును తయారు చేసి ప్రపంచ పారిశ్రామిక వ్యవస్థకు మూలపురుషుడు లోహశిల్పి కమ్మరి. ప్రపంచంలో ఏ వస్తువు తయారు కావాలన్నా కమ్మరి కొలిమిలో కాలి దాకలి పై సుత్తె దెబ్బలు తినాల్సిందే. మా ఊరిలో కమ్మరి వాళ్ళు లేకపోతే ప్రజలకు ఏ వస్తువు లేవు.

- మా ఊరిలో కమ్మరి చేసేవారు కమ్మరి ఆచారి అనే వ్యక్తి ఉండేవారు.

③ **వడ్రంగి:-** మా ఊరిలో వడ్రంగి పని చేసేవారు:- పెద్దబోయన్న మా తాతగారు, వారి కొడుకులు, కలపతో వస్తువులను తయారుచేయువారు వడ్రంగి. వీరు కలపతో వివిధ రకాలైన వస్తువులను, గృహ అలంకరణ సామాగ్రిని తయారుచేస్తారు. వీరు వ్యవసాయ పనిముట్లను

కూడా చేస్తుండేవారు. సాంప్రదాయకంగా ఈ వృత్తిని విశ్వబ్రాహ్మణులు మాత్రమే కులవృత్తిగా చేస్తున్నప్పటికీ ప్రస్తుతం ఇతర కులాలకు చెందిన వ్యక్తులు కూడా ఈ పనిని చేస్తున్నారు.

**చేనేత:-** మా ఊరిలో చేనేత వారు కూడా ఉండేవారు. చేనేత ప్రసిద్ధి చెందిన ఒక కుటీర పరిశ్రమ. కులవృత్తిలో మా గ్రామ ప్రజలు వృత్తిగా కొనసాగించేవారు. పడుగు, పేకలు ఒకదానితో ఒకటి అనుసంధానించబడే విధానాన్ని ఎంతో శ్రద్ధతో ఆ పని చేసేవారు. మగ్గం అని కూడా పిలుస్తారు.

**విద్యుత్:-** సౌకర్యం లేని కాలంలో వ్యవసాయం చేయడానికి చాలా కష్టంగా ఉండేది. దీపాలు పెట్టుకొని పని చేసేవారు. 1980 వరకు విద్యుత్ సౌకర్యము లేదు. అప్పుడు వ్యవసాయ బావుల వారు, మోటు ద్వారా నీటిని తోడి పంటలు పండించేవారు. ప్రజలు నీరు త్రాగడానికి మా గ్రామంలో ఊరబావి, చేదబావి ఉన్నాయి. వాటి ద్వారా ప్రజలు నీటిని ఉపయోగించుకున్నారు. పని చేసి వచ్చాకా అందరు ఇంటి పని చేసుకునేవారు. పిల్లలు సాయంత్రం పూట చదువుకునేవారు, ఆ చీకటిలోనే తల్లిదండ్రులు కూడా దీపం పెట్టుకొని ఇంటి పనులు, వంట పనులు చేసుకునేవారు. కూలి పని నుండి వచ్చి, ఆ చీకటిలోనే వంట, వార్పు చేసేవారట.

**పాడి పంటలు:-** మా గ్రామంలో బర్రెలు, గొర్రెలు, ఆవులు
కోళ్ళని పెంచుకునేవారు. మేకలు, వాటి ద్వారా పాలసేకరణ
చేసేవారు. వాటిని గ్రామాల ముందు మేత చేసేవారు/అమ్ముకొని
తినేవారు. ప్రతి ఇంటి వారు పెంచుకునేవారు. వాటి
ద్వారా కూడా డబ్బు సంపాదించేవారు. వాటిని మొత్తం
నీళ్ళకి చెరువు కుంటకి పోయేవారు. అందులో మంచి ఇప్పటి
వరకు మేకలు, గొర్రెలు, కోళ్లను పెంచుకుంటున్నారు.

**పాఠశాలు:-** గత 40 సం॥ క్రితం పాఠశాల ఉండేది.
నారు దానికి తోడు కొత్త ప్రభుత్వ బడి ఉండేది. 1 to 7
తరగతి వరకు ఉంది. మరియు ప్రైవేట్ బడి కూడా ఉండేది.
[టాయిలెట్ ఉన్నత పాఠశాల] ఉండేది. ప్రభుత్వ బడికి విద్యుత్
సౌకర్యం 20 సం॥ నుండి ఉంది. తెలంగాణ వచ్చాక కొన్ని
మార్పులు జరిగాయి, త్రాగు నీటి, విద్యుత్, బాత్రూమ్స్,
మరియు కొత్త పంతులుగారు కూడా వచ్చారు.
ప్రభుత్వ బడిలో ఇంగ్లీష్
ఆంగ్లం కూడా ఉంది.
కూడా చెప్తున్నారు ఇప్పుడు.



**విధ్యుత్ దీపాలు:-** 1975లో మా గ్రామంలో విధ్యుద్దీపాలు వేయడం జరిగింది. 1981లో విధ్యుద్దీపాలు కొంతమంది ఇంటికి ఉండేవి. విధ్యుద్దీపాలు లేక ఎంతో అవస్థలు పడ్డారు. డబ్బు ఉన్నవారే ఆయన ఇంటికి కరెంట్ వేసుకున్నేవారు. అప్పుడు కూడా జమీందారులా అను-మతి కూడా ఉండాలి.

- విధ్యుద్దీపాలు తెలంగాణా ప్రభుత్వం వచ్చాక మరింత కరెంట్‌ను, మా ఊరికి ప్రతి ఇంటికి ఉండేలా చేశారు.

**తోటలు:-** మా గ్రామంలో నిమ్మ, బొప్పాయి, జామకాయ బత్తాయి, మునగ తోటలు కలవు, మరియు పూల తోటలు ఉండేవి. ఈ తోటలకి గ్రామస్థులు పని చేసేవారు మరియు బానిసత్వంగా కొంతమంది రాజు గారి తోటల్లో పని చేసేవారు.

- మా గ్రామంలో తోళ్ళబొమ్మల ఆట ఆడించేవారు
- చిన్న గొప్ప విన్యాసలు చేసేవారట.

**పండుగాలు:-** మాకు దసర, ఉగాది, దీపావళి, సంక్రాంతి పండుగాలు ఘనంగా జరుపుకుంటాము. అదే విధముగా దసర రోజున జమ్మి చెట్టుకి ఊరేగింపుగా వెళ్తాము, దసరాను మా ఊరిలో అందరు జరుపుకుంటాము తొమ్మిది రోజులు అమావాస్య నుంచి నవమి వరకు దుర్గ దేవికి పూజలు ఉంటాయి. మొదటి రోజున అమ్మవారిని తెచ్చి గుడిలో పెడుతాము, రోజు ఒక్కొ-ఒక్క రూపంలో అలంకారం చేస్తారు. పదవ రోజు పార్వేలు ఉండు దసరా పండుగ విజయదశమి నాడు జరుపుకు-ంటాము

మా ఊరిలో తొమ్మిది రోజులు అమావాస్య నుంచి నవమి వరకు బతుకమ్మ ఆడుతారు. అందరు స్త్రీలు పిల్లలు పట్టు-చీరలు, నగలు వేసుకుంటారు. ఊరంత పండుగలాగా ఉంది. ఈ పండుగ రోజున, ఆటపాటలు, ప్రసాదాలు కూడా ఉంటాయి. ప్రక్క ఊరి వాళ్ళ కూడా వస్తారు.

• దసర పండుగను ఘనంగ జరుపుకుంటాము.

**దీపావళి పండుగ:-**

ప్రతి యేటా ఆశ్వయుజ అమావా-స్య రోజున జరుపుకునే దీపకాంతుల వెల్లువ దీపావళి పండుగ. మా గ్రామంలో దీపావళి పండుగ ఎంతో ఘనంగా జరుపుకుంటాము. దీపాల వరుసయే దీపావళి. మన పురాణాల ప్రకారం లంకలోని రావణాసురుని రాముడు సంహరించి సీతాసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు ప్రజలు ఆనందోత్సవాలతో దీపాలు వెలిగించారని, అదే దీపావళిగా మారిందని ప్రతీ-తి, పూర్వం దుర్వాసుడు అనే మహర్షి ఇంద్రుని ఆతిథ్యానికి మెచ్చుకొని, ఒక మహిమ గల హారాన్ని ప్రసాది-ంచారు, ఇంద్రుడు ఈ మహిమ గల హారాన్ని తాను స్వీకరించకుండా అహంకారంతో తన వద్దనున్న ఐరా-వతం మెడలో వేస్తాడు. ఆ ఐరావతం ఆ హారాన్ని కాలితో తొక్కి వేస్తుంది. ఇది చూసిన మహర్షి ఇంద్రుణ్ణి శపిస్తాడని మా నాన్నమ్మ గారు చెప్పింది.

• దీపావళి రోజున మా గ్రామంలో సంధ్యా సమయంలో మట్టి ప్రమిదలలో దీపాలను వెలిగిస్తారు.

కొత్త బట్టలు కట్టుకొని గుడికి వెళతారు. దీపాలతో పాటు బాణాసంచాలు కూడా కాల్చుతారు.

**సంక్రాంతి:-** మా గ్రామంలో సంక్రాంతి పండుగా కూడా బాగా జరుపుకుంటాము, మూడు రోజులు జరుపుకునే పండుగా, పల్లె ప్రజలు ఆనందోత్సాహాలతో 3 రోజుల పాటు జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి, ఈ పండుగా సూర్యగమనం ఆధారంగా జరుపుకుంటాం. సంక్రాంతి నాడు సూర్యుడు దక్షిణాయనం పూర్తి చేసుకొని ఉత్తరాయణంలోకి ప్రవేశించేటప్పుడు ఈ పండుగను జరుపుకుంటాం.

* **మూడు రోజుల పండుగా:-**
* **మొదటి రోజు:-** భోగి అనే పదం భుజ్ అనే సంస్కృత పదం నుండి వచ్చింది. రంగు రంగుల ముగ్గులు వేయడం, పాలు పొంగించడం చేస్తారు. సాయంత్రం బొమ్మల కొలువులు పెడతారు. చిన్న పిల్లలకు రేగుపండ్లు, పూలను తలపై పోస్తారు. ఇలా చేయడాన్ని భోగిపండ్లు పోయడం అని అంటారు.

**రెండవ రోజు:-** క్రాంతి అనే పదానికి సంస్కృతంలో ముందుకు జరగటం అని అర్థం. ఈ రోజు గాలిపటాలు ఎగురవేయటం, పందాలు కాయటం చేస్తారు.

- ఆడువారు ముగ్గులు వేయటం, ముగ్గులపోటీలు జరుపుకోవటం చేస్తారు.

**మూడవ రోజు:-** ఇది సంక్రాంతి చివరి రోజు, నెల రోజుల సంక్రాంతి ఉత్సవాలు ఈ రోజుతో ముగుస్తాయి ఈ రోజున పశువులను లక్ష్మీ స్వరూపాలుగా భావించి అందంగా అలంకరించి పూజిస్తారు. ఎద్దుల పందాలు, కోడి పందాలు కూడా ఈ రోజున నిర్వహిస్తారు.

- సంక్రాంతి పొంగ సందర్భానికి ఈ రోజున రథం ముగ్గు కూడా వేస్తారు.

* **ఉగాది:-** ఉగాది రోజు నుండి తెలుగు సంవత్సరం ప్రారంభం అవుతుంది కాబట్టి తెలుగు వారి మొదటి పండుగ, ముగ్గు, వాకిలి, శుభ్రపరుచుకోవటం తలంటు స్నానాలు, కొత్త బట్టలు ధరించటం, షడ్రుచులు గల ఈ పచ్చడిని తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు, బెల్లం, చింతపండు, కలిపి తయారు చేస్తారు.

* **వయోవృద్ధులు:-** మా ఊరిలో 70 నుండి 90 మధ్య వయసు గల వారు కలరు. వారికి మా గ్రామ చరిత్ర పూర్తిగా తెలుసు, రాజకీయంగా కొంత మంది ఉన్నారు, అందులో కొంతమంది, మండల, రాష్ట్ర స్థాయి గుర్తింపు ఉన్నవారు ఉన్నారు. వలకు కీళ్ళ నొప్పి, ఉన్నా కూడా వ్యవసాయం చేసేవారు కూడా ఉన్నారు. ఎంతో మంది

వృత్తులు కూలి పనులకు అప్పటి నుండి ఇప్పటివరకు పని చేసి బ్రతుకుతున్నారు. అందులో రాజకీయ సమాచారము 2020న మరణించారుం జరిగింది.

**పారిశుధ్యం:-** గతంలో మా ఊరిలో డ్రైనేజి వ్యవస్థ ఉండేది కాదు, వారి వారి ఇంటి ముందు ఇంకుడు గుంతలు, లంగం బొబ్బు, ఏర్పాటు చేశారు, కొన్ని దినాలు సరిగాను గుంతలు చేసుకునేవారు. రోడ్లు సుభ్రంగా ఉండేవి కాదు. ప్రస్తుతం మా గ్రామంలో డ్రైనేజి వ్యవస్థ ఉంది. రోడ్లు కూడా 2008న మా ఊరికి రోడ్లు వేశారు. రోడ్లు సుభ్రంగా ఉంటాయి. తెలంగాణా ప్రభుత్వం వచ్చాక మా ఊరిలో డ్రైనేజి రోడ్లు అన్ని కూడా ఉన్నాయి.

**నిత్తిగాతులు:-** మా గ్రామంలో చాలమంది బక్క పూట తిండి కూడా దొరకనివారు ఉన్నారు. వర్షాల ప్రభావం వల్ల పంటలు సరిగా పండగా కొత్త వంగాం కూడా వారు కష్టపడి చేసినా పంటలో వేస్తే చాల నష్టపోయారు. వర్షాలు లేక పంటలు లేక మా ఊరు కష్టాల్లో పడింది. కష్టాలో, ఖులో ఉండినా పంటలు అమ్మ మార్కెట్ రవాణా సౌకర్యం లేక కూడా మా గ్రామ ప్రజలు నష్టపోయేవారు. చాలామందికి విద్య లేనందున్నా చేసే పనిలో మెలుకువ తెలియక ఇబ్బంది పడేవారు, కాని ఇప్పటి వరకు పై విధంగా అటుభరంగా జీవిస్తున్నారు. తినటానికి తిండి లేక, త్రాగ నీరు లేక చాలా అవస్థలు పడేరు.

## ముజిక అంశాలు:-

**కులాలు, మతాలు మధ్య తేడా:-** మా గ్రామంలో చాలా
కాల కులాలు వారు ఉండేవారు, మతాలు కూడా ఉన్నాయి.
ట్లో కులాల వారు [బమ్మాన్లు రెడ్లు, జంగం] వీరు అగ్రకులాల
వారుగా ఉండేవారు. కమ్మరి, కుమ్మరి, సాకాలి, వడ్రంగి,
జంగలి, తెలుగు, గొల్ల, మునిష్టి గొల్ల, వడ్డే, మాదిగా,
మాల, SC, చేనేత్త. ఈ కులాలవారు కలరు.
ఒకరినొకరు కలిసి మెలిసి పనులు చేసుకొనేవారు. మా
ఊరిలో అందరి కులాలవారు కష్టం వచ్చిన, నష్టం వచ్చిన కలిసి
పనులు చేసుకొంటారు. లావు పనులను కూడా కలిసి చేసు
కొంటారు, ప్రతి ఒకరిని బంధుత్వంతో పిలుసుకుంటారు.
మామ, బాబాయి, చిన్న ...] అంటు పిలుసుకుంటారు.
ఇప్పటి వరకు మా ఊరు కలిసి మెలిసి చేదోడు, వాదోడు
బంధుత్వంతో కలిసి ఉంటారు.

**సాంస్కృతిక అంశాలు:-** మా గ్రామంలో కబడి, కోకో,
గోలీలు, తొక్కుడు బిళ్ల, చెట్టుగడు ఆటలు ఆడుతారు, మరియు
ట వత్తివగా ఆడుతారు. మా గ్రామానికి దగ్గరలో ఉన్న
పల్లో శ్రీ చెన్నకేశవ స్వామి మరియు సంతాన వేణుగో
పాలస్వామి రథోత్సవం సంబంధంగా జాతర జరుగేవి
అప్పుడు కుటుంబంతో కలిసి పోయేవారము. ఒడి పిల్లలు
అందరు సాయంత్రంపూట కబడి, కోకో, దాగుడుమూతలు
ఆడువారము అక్కడే.

**జాతర:-** గద్వాల జాతరని మా గ్రామ ప్రజలు పక్క ఊరి
అందరు జరుపుకుంటాము. బెల్లం, బొట్టుసలు, బొరుగులు,
బొమ్మలు, గొర్నెలు తెచ్చుకుంటాము.

**ప్రత్యేక పండుగా:-** మా గ్రామంలో దసర ప్రత్యేక పండుగా ఉంది. ఎందుకు అనగా ఆ రోజున పూర్వ పరిపాలక వంశానికి చెందినవారు వచ్చి జమ్మి చెట్టుకు పూజ చేస్తారు, మరియు రంగస్వామిని పల్లకిలో ఊరేగిస్తారు.

**అక్షరాస్యత, నిరుద్యోగం:-** గతంలో విద్య లేనివారు చాలా మంది ఉండేవారు. తరువాత కాలంలో అక్షరాస్యత పెరిగింది. బడులు, ఇంగ్లీష్ విద్యలు కూడా ఎక్కువగా చెప్పారు. అందువలన నిరుద్యోగాలు చాలా మందికి తక్కువయారు.

- మా ఊరిలో చదువు, ఇంగ్లీష్ చదువు కూడా 2009 సం॥న ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పుడు వరకు మా ఊరిలో చదువు మరియు నిరుద్యోగాలు కూడా తక్కువయాయి.
- మా ఊరిలోని నిరుద్యోగులకు ఇప్పుడే మంచి జాబులు వస్తున్నాయి. 50% ప్రజలు జాబు చేసేవారు, 50% ప్రజలు కొందరు కూలి పనిని, వ్యవసాయం, మరియు నిరుద్యోగులు ఉన్నారు.

**తెలంగాణాలో ఉద్యమం-పునర్నిర్మాణం:-** 2002 సం॥లో తెలంగాణ ఉదయం మెదలవలేనపాట్టి నుంచి మా గ్రామంలో నిరుద్యోగులు అధికంగా ఉండటం వల్లన తెలంగాణ ఉద్యమం తీవ్రత తీవ్రంగా ఉండేది. అప్పుడు ఉద్యమంలో మా గ్రామంలోని చాలామంది పాల్గొనేవారు. కొన్ని కొన్ని సందర్భాలలో రోడ్ల పైకి వచ్చి బస్సులను కూడా ఆపేవారు. ఒక్కొక్క సమయంలో బస్సులను రాళ్ళలతో, కట్టెలతో కూడా కొట్టేవారు. ఇది దాదాపు 4 సంవత్సరాలు కొనసాగింది.

తెలంగాణ వచ్చిన తరువాత మా ఊరిలో త్రాగునీరు,
విద్య, కరెంట్, రోడ్లు, రైతుబీమా, హరితహారం, బతుకమ్మ
చీరలు, మిషన్ కాకతీయ, రైతుబంధు, షాదీముబారక్
పథకాలు మరియు, దళితబంధు, గొర్రెల పంపిణీ, కళ్యాణ
లక్ష్మి, కంటివెలుగు, ఆరోగ్యలక్ష్మి వంటి ఎన్నో రకాలుగా
మా ఊరికి ఈ పథకాలు వచ్చాయి.
తెలంగాణ వచ్చాక మా ఊరు చాలా బాగా అభివృద్ధి
చెందింది. 2017 to 2022 వరకు మా ఊరికి గొప్ప గొప్ప
సౌకర్యాలు జరిగాయి.

**త్రాగునీరు:-** ముఖ్యంగా మా ఊరికి త్రాగునీరు సమస్య
ఉండేది. మా గ్రామ ప్రజలు ఊరుబావి నీరు త్రాగేవారు.
అవి త్రాగినప్పుడు కొన్ని వ్యాధులు వచ్చేవి, కాని ఇప్పుడు
మిషన్ భగీరథ వచ్చాక మా ఊరిలో సమస్యలు లేవు.
లక్ష్యంగా ఉన్నాయి. (1) త్రాగునీటి సమస్యలను తీర్చడం.
(2) స్వచ్ఛమైన మంచినీరు అందించారు
(3) మూడు సెగ్మెంట్లలో పనులన్నీ పూర్తి చేసి, 2019 నాటికి
తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి నల్లాను ఏర్పాటుచేసి,
సురక్షిత మంచినీటిని అందించారు. 2017లో వచ్చాయి.

**కంటివెలుగు:-** మా గ్రామానికి కంటివెలుగు పథకం
వచ్చాక పిల్లల నుంచి వృద్ధుల వరకు కంటివెలుగులో చూపించారు.
కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు
వైద్య సేవలు అందించారు. ప్రభుత్వ ఖర్చులతో ఉచిత
-ంగా తెలంగాణలోను, మా గ్రామంలోను కంటి పరీక్షలు
నిర్వహించారు, కళ్ళద్దాలు కూడా ఇచ్చారు. శస్త్రచికిత్సలు
అందజేస్తారు.

**బతుకమ్మ చీరలు:-** మా గ్రామానికి బతుకమ్మ చీరలు కూడా అందించారు. బతుకమ్మ పండుగా సందర్భంగా రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డలందరికీ కానుకగా అందిస్తున్న చీరలు. 2018లో బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం మా గ్రామంలో వచ్చాయి.

**గొర్రెల పంపిణీ పథకం:-** తెలంగాణ వచ్చాక మా ఊరిలో గొర్రెల పంపిణీ చేశారు, యాదవ, కురుమ వర్గాలకు చెందిన వారికి ప్రభుత్వం నుండి సబ్సిడీలో గొర్రెలను పంపిణీ చేసే వారు. గొల్ల, కురమ వర్గాల వారు తమ సాంప్రదాయ వృత్తుల్లో సాధికారత సాధించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతమవుతుంది. మొదటి విడత, రెండవ విడత మా గ్రామానికి వచ్చాయి. పశుగ్రాసం, గొర్రెలకు పశుగ్రాసం అందించడానికి గడ్డి విత్తనాలపై ప్రభుత్వం నుండి 75% రాయితీ అందుతుంది. మా గ్రామంలోని ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారు.

**రైతుభీమా:-** మా గ్రామానికి రైతుభీమా పథకం కూడా కొనసాగుతుంది. తెలంగాణా రాష్ట్రంలో వ్యవసాయం తక్కువ ఉత్పాదకత మరియు ఉత్పాదకత కారణంగా తరచుగా కరువు, రైతుల పెట్టుబడి తక్కువ స్థాయి ఆదాయం వల్లనైన రైతుభీమాను స్థాపించారు.

- 18 నుండి 59 సంవత్సరాల వయస్సు గల రైతులు ఈ పథకం ఉంది.
- భూములు ఉన్నా వారికి ఈ పథకపు డబ్బు భీమా వస్తాయి.
- మా ఊరి ప్రజలు అందరు కూడా సంతోషంగా ఉన్నారు, ఏ కష్టాలు లేవు.

**సమాచారం కోసం సంప్రదించినా వ్యక్తులు:-**

- మా నాన్నగారు
- నానమ్మ, బాబాయి
- గ్రామ సర్పంచ్, గ్రామ రెవెన్యూ అధికారి.
- ఈ విషయాలు తెలుసుకోవడం వల్లనా నాకు గొప్ప అనుభూతి కల్గింది.